గ్యాస్ ధరలు తగ్గించాలని రాస్తారోకో


ఏటూరునాగారం: నిరసన తెలుపుతున్న నాయకులు


వెంకటాపురం(ఎం)లో..


వెంకటాపురం(కె)లో..

ఎస్ఎస్ తాడ్వాయి: పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జెడ్పీ వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై భారం మోపుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర మాజీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు సలేందర్, సర్పంచ్‌లు బుంది శ్రీధర్, శిడం బాబురావు, తాడ్వాయి ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, నాయకులు బండారు చంద్రయ్య, గోపాల్‌రెడ్డి, గుర్రం సమ్మిరెడ్డి, చల్లా రజినీకర్‌రెడ్డి, వసంతరావు, లక్ష్మణ్, స్వరూప, మహిపాల్‌రెడ్డి, లింగాచారి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: కేంద్రం ప్రభుత్వం గ్యాస్‌పై పెంచిన ధరను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గ్యాస్ ధర పెంపును నిరసిస్తు శుక్రవారం రోడ్డుపై వంటలు చేసి నిరసన, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కనీసం వంట గ్యాస్‌ను కూడా తగ్గించకపోవడం రోజు రోజుకు పెంచుతూ ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ్మూర్తి, ఎంపీపీ అంతటి విజయ, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్దార్‌పాషా, శ్రీనివాస్, చంటి, కిరణ్, మల్లారెడ్డి, ఖాజాపాషా, స్వరూప, మహబూబి, రామకృష్ణ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): కేంద్ర ప్రభుత్వం పెచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పాయం రమణ, మండల అధ్యక్షుడు గంపా రాంబాబులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలతో నిరుపేదలపై భారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పూనెం శ్రీదేవి, చిడెం యామిలి, సమ్మయ్య, ఎంపీటీసీ సాంబశివరావు, మండల కార్యదర్శి శెట్టి మురళి, అధికార ప్రతినిధి దర్రా దామోదర్, నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, గాందర్ల నాగేశ్వరావు, శాంతమూర్తి, మాధూరి, జానకమ్మ, లలిత, గ్యానం రవీందర్ తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ మండల కేంద్రంలోని తాళ్లపాడులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, సర్పంచ్‌లు మెడబోయిన అశోక్, మేకల మహేందర్, ఎంపీటీసీలు పాశాల అనిత వీరమల్లు, కుందారపు మధుకర్, పీఏసీఎస్ చైర్మన్లు కాసర్ల కుమార్, ఎర్రబెల్లి గోపాలరావు, మాదుగుల రమేష్, నాయకులు మల్క రమేశ్, కూరెళ్ల రామాచారి, చంటి భద్రయ్య, భాషవేన జ్ఞానేందర్, సామర్ల రాజమౌళి, జనగాం రవీందర్, నర్ర భద్రయ్య, సాద రమేశ్, కొంతం రాజయ్య, చీకుర్తి మధు పాల్గొన్నారు.


ఎస్ఎస్ తాడ్వాయి: మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వాజేడు: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడంతో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలను చేశారు. సిలిండర్ మోసుకుంటూ ర్యాలీ తీశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నర్సింహరావు, విజయ్, సాంబ మూర్తి, నిజాముద్దీన్, నరేష్, సాంబయ్య, కోటేశ్వరావు, ఆదినారాయణ తదితరులున్నారు.


వాజేడులో..

'సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం'

ఏటూరునాగారం: గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి బీజేపీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యాస్ ధరలను కేంద్రం పెంచి సామాన్యులు వంట చేసుకునే పరిస్థితి లేకుండా చేసిందన్నారు. మళ్లీ అడవులకు వెళ్లి కర్రలను తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.400 లు ఉంటే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం రూ.1174లు చేసిందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, టౌన్ అధ్యక్షు డు సులేమాన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సోదరి రామయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్, మాధవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షుడు లక్కీ, నవీన్, కయ్యూం, మల్లేష్ పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

పలిమెల: అధికారాలు అందుబాటులో ఉండి మండల ప్రజలకు మెరుగైన సేవలందించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పలిమెల మండలం ఏర్పడి ఆరు సంవత్సరాలు అవుతున్న తహసీల్దార్, వ్యవసాయ, మండల పరిషత్ వంటి ముఖ్యమైన శాఖలు మహదేవ్‌పూర్ మండలంలోనే ఏర్పాటు చేయడంతో చిన్న చిన్న పనులకు సైతం అధిక చార్జీ వెచ్చించి రైతులు, ప్రజలు అక్కడికి వెళ్లాల్సి వస్తుందన్నారు. తీరా కార్యాలయాల వద్ద వెళ్లిన వారికి అధికారులు ఉండకపోవడంతో నిరాశే ఎదురవుతుందని తెలిపారు. అధికారులు సమయపాలన పాటిస్తూ కార్యాలయాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ములుగు రూరల్: విద్యుత్ సబ్ స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో పాటు పత్తిపల్లి సబ్ స్టేషన్ పరిధి జగ్గన్నపేటలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

'జాతర'కు ఏర్పాట్లు

ములుగు రూరల్: ములుగు మండలంలోని కొత్తూరు పంచాయతీ పరిధి దేవునిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి జాతరకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇండ్ల అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 06న స్వామి వారి కల్యాణమహోత్సవం, 07న పూర్ణహిత హోమం, గుడి చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన ఉంటుందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం, మంచి నీటి వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయాలని కోరారు.

రేపు బొడ్రాయి వార్షికోత్సవంపై సమావేశం

ఏటూరునాగారం: మండల కేంద్రంలో బొడ్రాయి 11వ వార్షికోత్సవ నిర్వహణపై చర్చించేందుకు ఈనెల5న రామాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకుడు లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని కుల సంఘాలు, యువత, మహిళలు, ఉద్యోగస్తులు, ప్రజలు తరలిరావాలని కోరారు.

చెరువు తూము పరిశీలన



మహాముత్తారం: మండలంలోని కొర్లకుంట ఊరచెరువు తూముతోపాటు పంట పొలాల్లోకి నీరు వెళ్లే కాల్వ కూరుకుపోయింది. దీంతో సర్పంచ్ ముక్కెర నవీన్‌గౌడ్ నీటిపారుదల శాఖ అధికారులకు సమస్యను విన్నపించారు. వెంటనే స్పందించిన అధికారులు ఏఈ యాకయ్యను తూము, కాల్వను పరిశీలించాలని ఆదేశించడంతో శుక్రవారం ఏఈ స్థానిక సర్పంచ్‌తో కలిసి తూమును కాల్వ పరిశీలించారు. పై అధికారులకు సమస్యను తెలిపి వారం రోజుల్లో పనులు చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

చిట్యాల: మండలంలోని జడలపేట క్రాస్ వద్ద నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నైన్‌పాక గ్రామం మీదుగా అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లు జడలపేట క్రాస్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. తనిఖీ చేయగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై ట్రాక్టర్ యజమానులైన కోటిలింగం, సతీష్, లింగారావు, సంపత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

మహాముత్తారం: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఇన్‌చార్జ్ ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు యామన్‌పల్లి ప్రధాన కుడలి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహన పత్రాలను పరిశీలించారు. అనంతరం అనుమానితులను విచారించి వదిలేశారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

విద్యార్థికి అభినందన



మొగుళ్లపల్లి: ఫిబ్రవరి 9, 10, 11న బీహార్ పాట్నాలో జరిగిన 8వ జాతీయ స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్ 2023 అండర్ 16 కేటగిరి డిస్కస్‌త్రో పోటీలో మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రాకేష్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచినట్లు గురుకుల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని శుక్రవారం ప్రిన్సిపాల్‌తో పాటు, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, పాపారావు, పీఈటీ కార్తీక్, శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు


నియామక పత్రాన్ని ఇస్తున్న పీఓ అంకిత్

వాజేడు: జాబ్‌మేళా ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఓ అంకిత్ హాజరై మాట్లాడారు. జాబ్‌మేళా ద్వారా వచ్చిన అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో 112 మంది పాల్గొనగా అందులో 62 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్‌లో 10 మంది, ఎస్ఎస్ బ్రియో ప్లాంటేషన్‌లో 6, టాటా స్ట్రైవ్‌లో 9, ప్రైమరీ హెల్త్ కేర్‌సర్వీస్‌లో 6, సుస్థిర ప్రైవేట్ లిమిటెడ్‌లో 1, రిలయన్స్ ఇన్సూరెన్స్‌లో 20 మంది ఎంపికయ్యారు. వీరికి నెలకు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వారి అర్హతలను బట్టి వేతనంను కంపెనీ వారు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ విజయ, జేడీఎం కొండల రావు, ఏపీఎం శ్రీనివాసరావు ఉన్నారు.

సైన్స్ కిట్ల పంపిణీ


సైన్స్ కిట్లు అందజేస్తున్న విద్యాసాగర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి

ములుగు రూరల్: మండలంలోని పలు పాఠశాలకు సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ పరికాలను అందించారు. మండలంలోని అబ్బాపూర్, మల్లంపల్లి, కోయగూడెం, ములుగు బాలికల , బాలుర, దేవగిరిపట్నం, జంగాలపల్లి పాఠశాలతో పాటు వెంకటాపురం(ఎం) మండలం నర్సాపూర్, వెంకటాపురం పాఠశాలలకు సైన్స్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా అబ్బాపురం పాఠశాలలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సొసైటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్, సలహాదారుడు పాశం సంజీవరెడ్డిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామల శ్రీనివాసులు, సెక్రటరీ విజయమ్మ, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, మధుసూదన్, రమేశ్, లక్ష్మీ, రవీందర్, ఆగయ్య పాల్గొన్నారు.

జీవితంలో విద్యార్థి దశ కీలకం


మాట్లాడుతున్న వలియాబీ

ఏటూరునాగారం: జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, అప్పుడు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్‌కు బాటలు వేస్తాయని జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వలియాబీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ భగవద్గీత మాట్లాడుతూ.. ఇష్టంతో చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో ఆకట్టుకున్నారు. అధ్యాపకులు పవన్‌రాజ్, అనిల్‌కుమార్, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, వెంకటేష్, రాజ్‌కుమార్, భిక్షం, సుమన్, విజయ, ప్రభాకర్, సిబ్బంది, విద్యార్థులు, వివేకానంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ విడుదల చేయాలి


కృష్ణప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ములుగు రూరల్: గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల పెండింగ్ డీఏను వెంటనే విడుదల చేయాలని గిరిజ సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండలంలోని రాయినిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ శాఖ విద్యావిదానంలో అకాడమిక్ క్యాలెండర్‌పై స్పష్టత ఇవ్వాలని అన్నారు. సీఆర్టీల ఆరు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్‌ను శాలువాలతో సన్మానించారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

వెంకటాపురం(కె): మండలంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ, కంటి వెలుగు వైద్యాధికారి నరహరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వైద్యాధికారి భవ్యశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. వీరభద్రవరం పంచాయతీలో 652 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 82 మందికి రీడింగ్ అద్దాలను అందించామని 117 మందికి దగ్గర, దూరం చూపు అద్దాలను అర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. 107 మందికి కంటి అపరేషన్ కోస రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో హోటల్ దగ్ధం


మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ములుగు: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో హోటల్ దగ్ధమైన సంఘటన జిల్లా కేంద్రంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, హోటల్ యజమాని తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కిరణ్ అనే వ్యక్తి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన కొన్ని సంవత్సరాలుగా రమ్య టిఫిన్, బిర్యానీ హోటల్‌ను నడుపుతున్నాడు. గురువారం రాత్రి అంతా ముగించుకొని ఇంటికి వెళ్లాడు. హోటల్‌లో పనిచేసే వారు అదే బిల్డింగ్‌లో పై అంతస్తుకు వెళ్లి నిద్రలోకి జారుకున్నారు. అర్ధరాత్రి 12నుంచి ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా హోటల్ నుంచి పొగలు రావడం గమనించిన హోటల్ సిబ్బంది యజమానికి సమాచారం అందించారు. ఆయన ఫైర్ సిబ్బంది తెలపడంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. కాలిపోయిన కుర్చీలు, కౌంటర్, ఫ్యాన్లు, సీలింగ్, వంట సామగ్రి విలువ సుమారు రూ.5 లక్షలకు పైగా ఉంటుందని కిరణ్ తెలిపారు. సకాలంలో మంటలు ఆర్పకపోతే పక్క బిల్డింగ్‌లోకి పాకడంతో పాటు వంట గదిలోని గ్యాస్ బండల ద్వారా పెను ప్రమాదం జరిగి ఉండేది. అయితే ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వెంగళరావు పేట గ్రామంలో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నాలుగు రోజులుగా గ్రామంలో తాగు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న పంచాయతీ మోటార్ పనిచేయక నీరు రావటం లేదని అన్నారు. మిషన్ భగీరథ నీరు కూడా వారం రోజులుగా రావటం లేదని తెలిపారు. ఈ విషయం మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసేది ఎమి లేక రోడ్డుపై బైఠాయించినట్లు తెలిపారు. ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ ఏఈ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావులు సంఘటన ప్రాంతానికి వెళ్లి ఆందోళన కారులతో మాట్లాడి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

ఐసీడీఎస్‌కు నిధుల కోత సరికాదు


ధర్నాలో మాట్లాడుతున్న రత్నం రాజేందర్

ములుగు రూరల్: కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌కు బడ్జెట్ కేటాయింపులో నిధుల కోత విధించడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో 48 గంటల ధర్నా చేపట్టారు. ముందుగా జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుతున్న పోషక ఆహారాన్ని దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఐసీడీఎస్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం విరమించుకోవాలని అన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నేరుగా గ్యాస్ సిలిండర్‌లను అందించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి అమ్జద్‌పాషా, నర్సింహ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొట్ల కార్తీక్‌లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు సరోజన, సమ్మక్క, పద్మ, వెంకటరమణ, భాగ్య, జమున, మంజుల, సూరమ్మ, సార్వతి, రుక్మిని, విజయలక్ష్మీ, సరిత, సంధ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను జాగ్రత్తగా పెంచాలి


కాళేశ్వరం: మొక్కలు పరిశీలిస్తున్న అధికారులు

కాళేశ్వరం: నర్సరీలోని మొక్కలను జాగ్రత్తగా పెంచాలి ఎంపీడీఓ శంకర్ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని మెట్‌పల్లి కాళేశ్వరం నర్సరీలోని మొక్కలను ఆయన శుక్రవారం పరిశీలించారు. వేసవిలో మొక్కలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మెట్‌పల్లి పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. సర్పంచ్‌లు శోభ, వసంత, ఈజీఎస్ ఏపీఓ రమేష్, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

పలిమెల: మండలంలోని పలిమెల, సర్వాయిపేట గ్రామ పంచాయతీల పరిధిలోని నర్సరీలను ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలోని మొక్కలు పెరిగేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, కలుపు తొలగించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, సురేందర్, వాచర్స్ పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం


బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

చిట్యాల: మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట గ్రామంలోని రెండవ అంగన్‌వాడీ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారమైన బాలమృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, రమ, రాజేశ్వరి, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.